www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -326 సోమవారం 10 ఫిబ్రవరి 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

## తిరుమలకు కల్తీ నెయ్యికేసులో
# నలుగురి అరెస్టు

- ఆధారాలు ముందుపెటి ప్రశ్నించిన అధికారులు
- విచారణలో నీళ్లు నమిలిన నిందితులు
- 20 వరకు రిమాండ్ విధించిన న్యాయమూర్తి



అమరావతి, ఫిబ్రవరి 9 ప్రజావినికిడి:
తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీ కోసం కల్తీ నెయ్యి సరఫరా చేశారనే ఫిర్యాదులపై నమో దైన కేసులో కీలక అడుగు పడింది. ఉత్తరా ఖండ్ రాష్ట్రం రూర్కీలోని ఖోలేబాబా ఆర్గానిక్ డెయిరీ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్లు విపిన్' జైన్, సామిల్ జైన్, శ్రీకాళహస్తి సమీపంలోని పెను బాకలో ఉన్న శ్రీవైష్ణవి డెయిరీ ప్రైవేట్ లిమి టెడ్ సీరువో అపూర్వ బావడా, తమిళనాడు. రాష్ట్రం దిండిగల్లోని ఏఆర్ డెయిరీ ఎండీ డా. రాజు రాజశేఖరన్లను సిట్ అధికారులు ఆది వారం సాయంత్రం తిరుపతిలో అరెస్టు చేశారు. రాత్రి 10.30కు రెండో అదనపు మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి నివాసంలో నిందితులను ప్రవేశ పెట్టారు. వారికి ఈ నెల 21 వరకు రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాబిచ్చారు. ఈ కేసులో ఇవే తొలి అరెస్టులు, వైకాపా హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదం తయా రీడి కల్తీ నెయ్యి సరఫరా చేశారనే ఫిర్యాదుపై గతేడాది సెప్టెంబరు 25న

మిగతా 2లో

## ఛత్తీస్ గఢ్ లో మరో భారీ ఎన్ కౌంటర్..
# 31 మంది
# మావోయిస్టుల మృతి


- ఇద్దరు జవాన్లూ మృతి
- హతుల్లో మావోయిస్టు అగ్రనేతలు?
- 20 మంది పురుషులు, 11మంది మహిళలు ఉన్నట్లు గుర్తింపు
- నారాయణపూర్ జిల్లా కేంద్రానికి మృతదేహాల తరలింపు
- బలగాలపై హోం మంత్రి అమిత్షా ప్రశంసలు
- వచ్చే ఏడాది మార్చి నాటికి నక్సలిజాన్ని అంతం చేస్తామని ప్రతిన



ఫిబ్రవరి 9(హైదరాబాద్ ప్రజావినికిడి:
ఛత్తీస్ గఢ్ లో ఆదివారం ఉదయం మరో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడ్డారు. ఈ క్రమంలో ఎదురుకాల్పులు జరగగా 31 మంది మావోయిస్టులు మృతి చెందారు. తొలుత 12 మంది చనిపోయారని అధికారులు తెలిపారు. అయితే, ఘటనా స్థలంలో మరిన్ని మృతదేహాలను గుర్తించామని, ఇప్పటి వరకు 31 మంది చనిపోయారని వివరించారు.

మిగతా 2లో

## చిలుకూరు ప్రధాన అర్చకుడు
# రంగరాజన్పై దాడి
పోలీసుల అదుపులో ప్రధాన నిందితుడు



హైదరాబాద్ ప్రజావినికిడి: :చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై ఇంటిపై దాడికి పాల్పడ్డారు. వీర రాఘవ రెడ్డి అనే వ్యక్తి 20 మందితో కలిసి వచ్చి దాడి చేశారు. ఇంట్లోకి చొరబడి తన అనుచరులతో కలిసి విచక్షణ హంగామా చేశాడు వీర రాఘవరెడ్డి. దీంతో ఈ ఘటనపై అర్చకులు రంగరాజన్ మొయినాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో నిందితుడు వీర రాఘవరెడ్డిని ఎస్వోటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా మూడు రోజుల క్రితం తెల్లవారు జామున వీర రాఘవరెడ్డి అనుచరులు అర్చకులు ఇంట్లోకి చొరబడ్డారు.అంతేకాకుండా.. రంగరాజన్పై దూషిస్తూ హల్చల్ చేశారు. కాగా ఆలయం సమీపంలోని రంగరాజన్ నివాసానికి శుక్రవారం కొంతమంది వ్యక్తులు వచ్చారు. రామరాజ్య స్థాపనకు మద్దతు ఇవ్వాలని కోరారు. అందుకు రంగరాజన్ నిరాకరించారు. రామరాజ్యం పేరుతో వచ్చిన వ్యక్తుల మాట నిరాకరించినందుకు తమ కుమారుడిని తీవ్రంగా హింసించారని, తనపైనా దాడి చేశారు. ఈ దాడికి పాల్పడిన వారితో పాటు పరోక్షంగా వారికి సహకరించిన వ్యక్తులను కూడా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చిలుకూరు బాలాజీ ఆలయ మేనేజింగ్ కమిటీ చైర్మన్ ఎంవీ సౌందర్ రాజన్ ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో వీర రాఘవ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.



## దక్షిణాది రాష్ట్రాలు
# ఏకం కావాలి...

- కుటుంబ నియంత్రణ పాటిస్తే.. శిక్షిస్తారా?
- జనాభా దామాషాతో పునర్విభజన చేస్తే
- బిమారు రాష్ట్రాలతోనే కేంద్రంలో సర్కారు
- దక్షిణాది రాష్ట్రాల అవసరం ఉండదు
- ఇది ప్రజాస్వామ్యానికి పూర్తి విఘాతం
- పునర్విభజనలో రాష్ట్రాల్లో ఉన్న సీట్లను 50% పెంచాలి.. దీంతో అన్ని రాష్ట్రాల్లో పెరుగుతాయి
- ఒకే దేశం.. ఒకే ఎన్నికకు మేం అంగీకరించం
- ఈ విధానంతో స్థానిక సంస్థలుగా రాష్ట్రాలు
- ప్రధాని మోదీ అసలు ఉద్దేశం అదే
- మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో సీఎం రేవంత్

2లో






# బిసిల్లో ముస్లింలను ఎట్లాకలుపుతారు?

- ఎంఎల్సి ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య లోపాయికారి ఒప్పందం, మూడూ మేమే గెలుస్తాం
- అన్ని కేసులు పెట్టి ఒక్కర్నీ అరెస్ట్ చేయలేదు
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

నల్గొండ రూరల్ : మొల్తాడు కట్టినోడు.. కట్టనోడు ఒకటవుతారా? బిసిలలో 10శాతం ముస్లింలను ఎలా కలుపుతారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ ఆగ్ర హం వ్యక్తం చేశారు. ఆదివారం నల్లగొండ జిల్లాలోని పార్టీ కార్యాలయం లో జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు. ఈనెల 27న జరిగే ఎంఎల్సి ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు పార్టీలు లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నాయని ఆరోపించారు.



# కులగణన తప్పులతడక

- 22 లక్షల మంది ఉన్నా లేనట్లు చూపారు
- కాంగ్రెస్ జరిపిందంతా అశాస్త్రీయమైన సర్వే..
- రీ సర్వే జరపాలి 42 శాతం రిజర్వేషన్తో బిల్లు తేలేదు..
- సొల్లు మాత్రం చెప్పారు బిసిలకుసిఎం క్షమాపణ చెప్పాలి
- మోడీ, రాహుల్ చాయ్ తాగే లోపు రాజ్యాంగ సవరణ జరపొచ్చు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ వ్యాఖ్యలు

## మణిపూర్ ముఖ్యమంత్రి
# బీరెన్ సింగ్ రాజీనామా

- మణిపూర్ లో కొన్నాళ్లుగా జాతుల మధ్య వైరం
- నాయకత్వ మార్పు తథ్యమంటూ కొన్నిరోజులుగా వార్తలు
- ఢిల్లీ వెళ్లి నడ్డా, అమిత్ షాలను కలిసిన బీరెన్ సింగ్
- సాయంత్రానికి రాజీనామా

ఫిబ్రవరి 9హైదరాబాద్ ప్రజావినికిడి:
కొన్నేళ్లుగా జాతుల మధ్య వైరంతో అట్టుడుకుతున్న మణిపూర్ రాజకీయాల్లో సంచలన పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి ఎన్. బీరెన్ సింగ్ తన పదవికి రాజీనామా చేశారు. బీరెన్ సింగ్ రాష్ట్ర గవర్నర్ అజయ్ భల్లాను కలిసి రాజీనామా పత్రం అందజేశారు. బడ్జెట్ సమావేశాల సమయంలో బీరెన్ సింగ్ రాజీనామా చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాజీనామా నేపథ్యంలో బీరెన్ సింగ్ మాట్లాడుతూ...



మిగతా 2లో

# మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)

మణిపూర్ ప్రజలకు సీఎంగా వ్యవహరించడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్టు పేర్కొన్నారు. మణిపూర్ కు సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని వెల్లడించారు. మణిపూర్ లో కేంద్రం పలు అభివృద్ధి పనులు చేపట్టిందని, ఇకపై కూడా అభివృద్ధి పనులు ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. మణిపూర్ లో నాయకత్వ మార్పు తథ్యమని కొన్నిరోజులుగా వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో, ఇవాళ ఉదయం బీరెన్ సింగ్ ఢిల్లీ వెళ్లి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, పార్టీ ప్రధాన వ్యూహకర్త అమిత్ షాలను కలిశారు. సాయంత్రానికి బీరెన్ సింగ్ రాజీనామా ప్రకటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. 2023 మే నెలలో మణిపూర్ లో జాతుల మధ్య వైరం భగ్గుమంది. తీవ్రస్థాయిలో ప్రాణనష్టం జరిగింది. ఇటీవల నేషనల్ పీపుల్స్ పార్టీ మణిపూర్ లోని బీజేపీ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుంది. ఇది జరిగిన కొన్ని రోజులకే నితీశ్ కుమార్ నాయకత్వంలోని జేడీయూ కూడా మణిపూర్ బీజేపీ సర్కారుకు కటీఫ్ చెప్పింది. మణిపూర్ అసెంబ్లీలో మొత్తం సభ్యుల సంఖ్య 60. ప్రస్తుతం బీజేపీ బలం 37. మరో ఎనిమిది మంది ఇతర ఎమ్మెల్యేలు కూడా బీజేపీకు మద్దతుగా ఉన్నారు.

## తిరుమలకు కల్తీ నెయ్యికేసులో నలుగురి అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

తిరుపతి తూర్పు పోలీసు స్టేషన్లో కేసు నమో దైంది. దీని పై సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ, ఏపీ పోలీసు అధికారులతో ఏర్పాటైన సిటీ ఇటీవల దర్యాప్తు ముమ్మరం చేసింది. సీబీఐ హైదరాబాద్ జోన్ జాయింట్ డైరెక్టర్ వీరేశ్ ప్రభు, ఇతర సభ్యులు. గత మూడు రోజులుగా వైష్ణవి డెయిరీకి చెందిన డ్రైవర్లు. తితిదే సిబ్బందిని విచారించారు... అక్కడ వెల్లడైన సమాచారం ఆధారంగా విపిన్ జైన్, పొమిట్ జైన్, అపూర్వ చావడా, రాజు రాజశేఖరన్ లను ఆదివారం విచారణకు పిలిపించి ప్రశ్నించారు. ఏఆర్ డెయిరీ పేరుతో శ్రీవైష్ణవి డెయిరీ ప్రతిని దులే తితిదేకు నెయ్యి సరఫరా టెండర్లు దక్కించుకు న్నట్లు సిట్ తేల్చింది. ఏఆర్ డెయిరీ పేరును ముందు పెట్టి తప్పుడు చాక్యుమెంట్లు, సీళ్లు, ఇతర పత్రాలు ఉపయోగించి టెండర్లలో పాల్గొనట్లు గుర్తించింది. అసలు భోలేబాబాకూ భారీ ఎత్తున నెయ్యి ఉత్పత్తి చేసే సామర్థ్యం లేదని, ఆ సంస్థ మిగతా చోట్ల సేక రించి సరఫరా చేసిందని గుర్తించింది. వీటిపై సిట్ అధికారులు వేసిన ప్రశ్నలకు డెయిరీ ప్రతినిధులు సమాదా సమివ్వలేదు. భోలేబాబా నుంచి కిలో నెయ్యి రూ.355న్న కొను గోలు చేసి శ్రీవైష్ణవి డెయిరీ ఏఆర్ డెయిరీకి రూ.310,808 సరఫరా చేసినట్లు రికార్డుల్లో ఉంది. ఎక్కువ ధరకు కొని తక్కువ మొత్తానికి సరఫరా చేయడం ఎలా సాధ్యం? కల్తీ చేయలేదా? అని విచారణలో ప్రశ్నించగా, డెయిరీ ప్రతినిధులు స్పందించలేదని సమాచారం.

## బిసిల్లో ముస్లింలనుఎట్లాకలుపుతారు?

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో ప్రస్తుతం మూడు ఎంఎల్సి ఎన్నికలు జరుగుతున్నాయని, తమ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అధికార కాంగ్రెస్కు ఎంఎల్సి అభ్యర్థులే కరువు కాగా, బిఆర్ఎస్ గురించి పట్టించుకునేవారే లేరని ఎద్దేవా చేశారు.కాళేశ్వరం కేసు, ఫోన్ టాపింగ్, డ్రగ్స్, ఫామ్హౌస్, ఈ ఫార్ములా రేస్ కేసులలో బిఆర్ఎస్ నేతలు ఎవరినీ అరెస్ట్ చేయలేదని, దీనికి ప్రధాన కారణం ఆ రెండు పార్టీల మధ్య కుదిరిన అంతర్గత ఒప్పందమేనని అన్నారు. బిసి కులగణన తప్పులతడక అంటూ విమర్శించారు. ముస్లింలను బిసిలలో ఎలా కలుపుతారని ప్రశ్నించారు. ఓట్ల కోసమే ఒవైసీ కుటుంబం, రేవంత్ రెడ్డి గ్యాంగ్ కలిసి చేసిన కుట్ర అని విమర్శించారు. ముస్లింలను బిసిలుగా చేరిస్తే బిసి మంత్రులు ఎలా ఒప్పుకున్నారని పశ్నించారు. ఎంఎల్సి ఎన్నికల్లో కాంగ్రెస్ ఎందుకు ఓటేయాలో చెప్పాలని డిమాండ్ చేశారు.నిరుద్యోగ భృతి నాలుగు వేలు ఇస్తానని చెప్పిన హామీ, లక్షల ఉద్యోగుల హామీ ఏమైందో స్పష్టం చేయాలన్నారు ఫీజు రియింబర్స్మెంట్ కింద ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలకు ఇప్పటికే సుమారు రూ.7000 కోట్లు ఇవ్వాలన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగులకు పిఆర్సి ప్రకటిస్తామని ప్రగల్బాలు పలికి, ఇంతవరకు దాని ఊసు ఎత్తడం లేదన్నారు. విద్యాశాఖలో రెగ్యులర్ ఎంఈఓ డిఈఓ లేకపోవడమే కాకుండా అసలు విద్యాశాఖ మంత్రి లేకపోవడం హాస్యాస్పదమన్నారు. విద్యా వ్యవస్థ ప్రస్తుతం అర్బన్ నక్షల్స్ చేతిలో ఉందని విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు. మనోహర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఎస్సి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, కాసం వెంకటేశ్వర్లు, ఎంఎల్సి అభ్యర్థి సర్వోత్తమ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెల్లి చంద్రశేఖర్, కంకణాల నివేదిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కులగణన తప్పులతడక

హైదరాబాద్: బీసీల జనాభాను ఐదున్నర ప ర్సెంట్ తక్కువగా చూపించి కాంగ్రెస్ ప్రభుత్వం వారిని మోసం చేసిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు అన్నారు. 42శాతం రిజర్వేషన్ల వాగ్దానాన్ని రేవంత్ ప్రభుత్వం తుంగలో తొక్కింది. దీనిపై శాసనసభ, శాసనమండలిలో బీఆర్ఎస్ పార్టీ తరపున తమ నిరసనను తెలిపామన్నారు. కులగణన తప్పుల తడక అని, చిత్తుకాగితంతో సమానమని, ఈ సర్వేతో బలహీన వర్గాల గొంతును కాంగ్రెస్ కోసిందని, దీనిని ఏ బీసీ బిడ్డా ఒప్పుకోరన్నారు. మధుసూదనా చారి, తలసాని శ్రీనివాస్ యాదవ్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీలో తన వాదనను వినిపించిందని, శాస్త్రీయంగా మళ్లీ రీసర్వే చేయాలని, బలహీన వర్గాల బిడ్డలు ఆందోళనలతో ఉన్నారన్నారు.

ప్రభుత్వ సం క్షేమ పథకాల్లో, రేషన్ కార్డులలో, ఇండ్ల కేటాయింపుల్లో, ఆరు గ్యారంటీల్లో తమ వాటా తగ్గుతుందేమోనని అట్టడుగు స్థాయి లో ఉన్న ఎంబీసీలు, బీసీ బిడ్డలు భయపడుతున్నారన్నారు. ఉల్టా చోర్ కొత్వాల్ డాంటే అన్నట్టుగా రేవంత్ ప్రభుత్వం బీఆర్ఎస్ను విమర్శిస్తుందన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పు డు చేసిన సమగ్ర సర్వేను అందులోని బీసీ జనాభాను తప్పుపడుతూ ప్రభుత్వం పెద్దలు మాట్లాడుతున్నారని, బిసి డిక్లరేషన్ పేరిట కామారెడ్డి సభలో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున వాగ్దానాలు చేసిందని, 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని చెప్పిందన్నారు. బీసీలకు లక్ష కోట్ల బడ్జెట్ పెడతామని బీసీ సబ్ ప్లాన్ తీసుకువస్తామని సిద్ధరామయ్య నోటి వెంట కాంగ్రెస్ పార్టీ చెప్పించిందని, ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ప్రోక్యూర్మెంట్లలో 42శాతం బీసీలకే ఇస్తామని కాంగ్రెస్ పార్టీ చెప్పింది. కానీ సంవత్సరం గడిచిన 15 పైసలు కూడా బీసీ డీక్లరేషన్ కోసం ప్రభుత్వం కేటాయించలేదన్నారు. కొత్తగా బీసీ కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని ఒక్కో కార్పొరేషన్ 50 కోట్ల బడ్జెట్ ఇస్తామని చెప్పి 50 పైసలు కూడా ఇవ్వలేదన్నారు.

**బీసీలను క్షమాపణ అడగాలి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలను క్షమాపణ అడగాలని, ఐదున్నర శాతం జనాభా తగ్గించి దాదాపు 22 లక్షల మందిని లేనట్టుగా చిత్రీకరించిన దుర్మార్గాన్ని రేవంత్ రెడ్డి చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన అశాస్త్రీయం అసంబద్ధమని, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ నే కులగణన సర్వేను చిత్తుకాగితంతో సమానమని కాలబెట్టారన్నారు. మళ్లీ రీసర్వే చేయాలని డిమాండ్ చేశారు. ఈసారి కులగణలో తామంతా పాల్గొంటామని, కోరిన వివరణ వివరాలు ఇస్తామని, రీసర్వే కు వెంటనే ఆదేశించాలన్నారు.

42శాతం రిజర్వేషన్లు ఇస్తామన్న మాటను రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని, దీనిపై మొన్నటి అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు తీసుకువస్తారని భావించామని, కానీ బిల్లు తేలేదని, సొల్లు మాత్రం చెప్పారన్నారు. బీఆర్ఎస్ మాత్రమే 50 శాతానికి పైగానే బీసీలకు పార్టీ పరంగా అసెంబ్లీ పార్లమెంటు స్థానిక ఎన్నికల్లో టికెట్లు ఇచ్చిందని, అత్యధిక సీట్లు కేటాయించిందన్నారు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో ఆరు స్థానాల్లో బీసీలకు టికెట్లు ఇచ్చిందని, శాసనసభ ఎన్నికల్లో 34 సీట్లు బీసీలకు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మాట తప్పిందన్నారు.

# ఛత్తీస్ గఢ్ లో మరో భారీ ఎన్ కౌంటర్..

(మొదటి పేజీ తరువాయి)

భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు కొనసాగుతున్న నేపథ్యంలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పారు. ఈ ఘటనలో పలువురు మావోయిస్టులు గాయపడ్డారని సమాచారం. ఘటనా స్థలం నుంచి కొంతమంది మావోయిస్టులు తప్పించుకున్నట్లు తెలుస్తోంది. దీంతో డీఆర్ జీ, ఎస్టీఎఫ్ బృందాలు ఆ చుట్టుపక్కల ప్రాంతాలను జల్లెడపడుతున్నాయి.ఇటీవల ఒడిశా-ఛత్తీస్ గఢ్ సరిహద్దుల్లోని గరియాబంద్ జిల్లాలో ఎన్ కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. కుల్హాడీఘాట్ లో జరిగిన ఈ ఎదురుకాల్పుల్లో 20 మంది మావోయిస్టులు చనిపోయారు. తాజాగా ఆదివారం చోటుచేసుకున్న ఎదురుకాల్పుల్లో బీజాపూర్ జిల్లాలో 31 మంది మావోయిస్టులు మరణించారు. కాగా, తప్పించుకున్న మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. సమాధానమివ్వలేదు.మహిళా మావోయిస్టులు ఉన్నారు. బస్తర్ బజీ పి. సుందర్రాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. బీజాపూర్ జిల్లా పరిధిలో పోలీసు బలగాల పై దాడి చేసేందుకు మావోయిస్టులు



వ్యూహం రచించారు. ఇంద్రావతి నేష నల్ పార్క్ సమీప అటవీ ప్రాంతంలోకి పెద్దసంఖ్యలో చేరుకున్నారు. దీనిపై నిఘా వర్గాలకు సమాచారం అందడంతో బీజాపూర్ డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, స్పెషల్ టాస్కోర్స్, బస్తర్ ఫైటర్స్ బృందాల్లోని జవాన్లు సుమారు వెయ్యి మంది నాలుగు రోజుల నుంచి కూంబింగ్ చేపట్టారు. వీరికి నేషనల్ పార్క్ సమీప ఆటవీ ప్రాంతంలో ఆదివారం ఉదయం 8 గంటలకు మావోయిస్టులు ఎదురుపడ్డారు. వారు కాల్పులకు దిగ డంతో భద్రతా బలగాలు ప్రతిపాటించడం ప్రారంభించాయి. ఇరువర్గాల మధ్య మధ్యాహ్నం వరకు భీకర కాల్పులు జరిగాయి. కాల్పులు తగ్గాక 31 మంది మావో యిస్టుల మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మృతి చెందిన మావోయిస్టుల్లో ఇద్దరిని మద్దేడు ఏరియా కమిటీ కార్యదర్శి బుచ్చన్న, పశ్చిమ బస్తర్ డివిజనల్ కమిటీ కార్యదర్శి డివిజనల్ చేతనా నాట్యమంచ్ ఇన్చార్జి హుంగా కర్మగా గుర్తించారు.మిగిలినవారిని గుర్తిం వాల్సి ఉంది. ఘటనలో ప్రాణాలు కోల్పోయిన జవాన్లలో ఎస్టీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ సరేశ్కు మార్ ధ్రువ్(410), డీఆర్జీ కానిస్టేబుల్ వసిత్ రౌతే(40) ఉన్నారు. ఎస్టీ 25 కాని స్టేబుళ్లు గులాబ్ మాండవి, జగ్గు కల్ము గాయపడగా.. హెలీకాప్టర్లో రాయ్పూర్ ఆసుపత్రికి తరలించారు. వీరిద్దరి పరిస్థితి విష మంగా ఉన్నట్లు ఉన్నతా దికారులు ఘటన స్థలంలో ఏకే-17 తుపాకులు, ఇన్సాస్, 308, 12 బోర్, బ్యారెల్ గ్రనేడ్ లాంచర్, ఇతర ఆయుధాలు, మందుగుండు సామగ్రి అభ్యమయ్యాయి. ఎన్ కౌంటర్ జరిగిన ప్రాంతంలో కూంబింగ్ కొనసాగుతోంది. తెలిపారు.ఎదురుకాల్పుల ఘటనపై కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. దేశాన్ని మావోయిస్టుల రహి తంగా మార్చే దిశగా భద్రతాదళాలు భారీ విజయాన్ని సాధించాయని పేర్కొన్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి వారిని నిర్మూలిస్తామని 'ఎక్స్'లో పునరుద్ఘాటించారు.

# దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలి

## మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో సీఎం రేవంత్

హైదరాబాద్ ప్రజావినికిడి:
రాజ్యాంగపరమైన హక్కుల సాధనకు దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి పిలుపునిచ్చారు. జనాభా దామాషా పద్ధతిలో నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్రంలోని మోదీ సర్కారు చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలన్నారు. జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరిగితే.. దక్షిణాది రాష్ట్రాల్లో లోక్సభ స్థానాలు తగ్గుతాయని.. బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ వంటి బిమారు రాష్ట్రాల్లో గెలిచే సీట్లతోనే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చని, దక్షిణాది రాష్ట్రాలపై ఆధారపడాల్సిన అవసరమే పార్టీలకు ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం తిరువనంతపురంలో జరిగిన మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో సీఎం రేవంత్రెడ్డి పాల్గొన్నారు. మాతృభూమి ఎడిటర్, ఆహూతుల ప్రశ్నలకు తనదైన శైలిలో సమాధానాలిచ్చారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "మెరుగైన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ.. కుటుంబ నియంత్రణను పాటించినందుకు దక్షిణాది రాష్ట్రాలను శిక్షిస్తారా?" అని కేంద్రాన్ని నిలదీశారు. ఈ చర్య ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. "జనాభా లెక్కల ప్రకారం కాకుండా.. ప్రతి రాష్ట్రానికి 50న్న సీట్లను పెంచాలి. దీనివల్ల అన్ని రాష్ట్రాల్లో సీట్లు పెరుగుతాయి" అని సూచించారు. ఇదే సూచనను మోదీ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఒకే దేశం.. ఒకే ఎన్నిక విధానానికి తాము వ్యతిరేకమని, ఇది ఒకే వ్యక్తి.. ఒకే పార్టీకి నిదర్శనమని.. ఇదే మోదీ రహస్య అజెండా అని ఆరోపించారు. "బీజేపీ, ప్రధాని మోదీ ప్రతిదాన్నీ తమ నియంత్రణలోకి తీసుకునే ప్రయత్నం చేస్తారు. ఇది ప్రజాస్వామ్యానికి పెను ముప్పు. దీన్ని తిప్పికొట్టేందుకు కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పుదుచ్చేరి ప్రజలు ఏకమవ్వాలి" అని పిలుపునిచ్చారు. హరియాణాలో కాంగ్రెసను కేజ్రీవాల్ దెబ్బతీశారని, అది ఆయనకు ఢిల్లీలో ప్రతికూలమైందని, అంతిమంగా బీజేపీ లబ్ధి పొందిందని అభిప్రాయపడ్డారు.

### రాష్ట్రాలపై పెత్తనానికి యత్నం

రాష్ట్రాలను తన ఆధీనంలోకి తెచ్చుకునేందుకు మోదీ సర్కారు కుట్ర పన్నుతోందని రేవంత్రెడ్డి ఆరోపించారు. "రాష్ట్రం అనేది ఒక యూనిట్. రాష్ట్రాల సమాఖ్య ఈ దేశం. రాష్ట్రాల ప్రాథమిక హక్కులను మోదీ విస్మరించలేరు. రాష్ట్రాలను స్థానిక సంస్థలుగా మార్చి, తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని మోదీ ఆకాంక్షిస్తున్నారు. ఇప్పుడు విద్యారంగంలో మార్పు లు అందుకు నిదర్శనం. భవిష్యత్లో రాష్ట్ర వర్సిటీల ఉపకులపతులను సైతం కేంద్రమే నిర్ణయించేలా నిబంధనలను మారుస్తున్నారు. నదుల అనుసంధా నం విషయంలోనూ రాష్ట్రాల అధికారాలను లాక్కొంటున్నారు. కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితాలను రాజ్యాంగం స్పష్టంగా పేర్కొన్నా.. మోదీ మాత్రం అన్నీ తన చేతుల్లోకి తీసుకుంటున్నారు. 'ఒకే దేశం.. ఒకే ఎన్నిక' అన్నది ఏ విధంగానూ సరైంది కాదు. జాతీయ స్థాయి, రాష్ట్ర స్థాయి ఎన్నికలు వేర్వేరు. తప్పనిసరైతే 'ఒకే రాష్ట్రం.. ఒకే ఎన్నిక' నినాదంతో.. గ్రామ పంచాయతీలు, ఎంపీటీసీలు, జిల్లా పరిషత్, మునిసిపాలిటీ, సహకార ఎన్నికలను నిర్వహించవచ్చు" అని అభిప్రాయపడ్డారు. ప్రజలు, రాజకీయపార్టీలు దీన్ని అర్థం చేసుకోవడం లేదని, మేధావులు దీనిపై ఆలోచన చేయాలని కోరారు.

### పీవీపై బీజేపీ వాట్సాప్ వర్సిటీ ప్రచారం

మాజీ ప్రధాని పీవీ నర్సింహారావుకు కాంగ్రెస్ పార్టీ గౌరవం ఇవ్వలేదన్నది బీజేపీ, మోదీ వాట్సాప్ వర్సిటీ సృష్టించిన భావన మాత్రమేనని రేవంత్రెడ్డి అన్నారు. "పీవీని గ్రామపంచాయతీ సర్పంచ్ నుంచి ప్రధాని స్థాయికి తీసుకొచ్చిందే కాంగ్రెస్ పార్టీ. సర్దార్ వల్లభ్భాయ్ పటేల్ కూడా ఏఐసీసీ అధ్యక్షుడిగా, కేంద్ర హెూంమంత్రిగా పనిచేశారు. వీరిద్దరినీ కాంగ్రె స్కు దూరం చేసే కుట్ర జరుగుతోంది. పటేల్కు ఆరెస్సెస్ ముద్ర వేశారు. తామే పటేల్ వారసులమని బీజేపీ నేతలు చెప్పుకొంటున్నారు. దక్షిణాది రాష్ట్రాలకు కాంగ్రెస్ ఎన్నో అవకాశాలిచ్చింది. నీలం సంజీవరెడ్డి రాష్ట్రపతి అయ్యారు. జైపాల్రెడ్డి కేంద్ర మంత్రిగా పనిచేశారు. వాట్సాప్ వర్సిటీ ద్వారా బీజేపీ, మోదీ సృష్టించే మాయాజాలంలో ఎవరూ పడొద్దు" అని కోరారు.

### ప్రజలు మూడో పార్టీకి అవకాశం ఇవ్వట్లేదు

ఇటీవలికాలంలో ప్రజలు మూడోపార్టీకి అవకాశం ఇవ్వడం లేదని, అయితే అధికార పార్టీ, లేదంటే విపక్షం వైపు మొగ్గుచూపుతున్నారని రేవంత్రెడ్డి అభిప్రాయపడ్డారు. ఢిల్లీ ఎన్నికలు కూడా ఓ జాతీయ, మరో ప్రాంతీయ పార్టీ మధ్యే కేంద్రీకృతమైందని గుర్తుచేశారు. "ప్రజలు తమ ఓటు వృథా కావొద్దని భావిస్తున్నారు. దాంతో.. రెండు పార్టీల మధ్యే ఎన్నికలు కేంద్రీకృతమవుతున్నాయి. తెలంగాణలో బీఆర్ఎసకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నిలిచింది. ప్రధాని మోదీ స్వయంగా ప్రచారం చేసినా.. బీజేపీకి 13న్న ఓట్లే వచ్చాయి. నిజానికి అసెంబ్లీ ఎన్నికలకు ముందు జరిగిన రెండు ఉప ఎన్నికల్లో బీజేపీనే గెలిచింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెసకు డిపాజిట్లు కూడా రాలేదు. కానీ, సాధారణ ఎన్నికలు వచ్చేసరికి, కాంగ్రెస్ ఓటు బ్యాంకు 40శాతానికి పెరిగింది. అధికారంలోకి వచ్చింది" అని చెప్పారు. ప్రజలను జాతీయ నాయకుల పేరుతో ఓట్లు అడిగితే ఫలితం ఉంటుందని రేవంత్ అభిప్రాయపడ్డారు. "సర్పంచ్ ఎన్నికల్లో కూడా బీజేపీ మోదీ పేరుతో ఓట్లడుగుతోంది. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ రేవంత్రెడ్డి పేరుతో ఓట్లడిగితే.. ఓటర్లు అగ్రకులాన్ని చూస్తారు. తాము బీసీలమని, రేవంత్కు ఎందుకేయాలని అడుగుతారు. అదే సోని యా పేరుతో ఓట్లడిగితే.. కులాన్ని పెద్దగా పట్టించుకోరు. మేం అసెంబ్లీ ఎన్నికల్లో సోనియా గాంధీ పేరుతోనే ఓట్లడిగాం. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాను గెలిపించాలని కోరాం" అని వివరించారు.




### ట్రిలియన్ డాలర్ల జీఎస్డీపీనే లక్ష్యం

తెలంగాణ జీఎస్డీపీ ప్రస్తుతం సుమారు 200 బిలియన్ యూఎస్ డాలర్లుగా ఉందని, 2035 నాటికి దానిని ట్రిలియన్ యూఎస్ డాలర్లుగా మార్చాలనుకుంటున్నామన్నారు. "తెలంగాణ రా ష్ట్రాన్ని హైదరాబాద్ కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ అనే మూడు జోన్లుగా విభజించాం. 160 కిలోమీటర్ల పొడవైన ఔవుటర్ రింగు రోడ్డు(ఓఆర్ఆర్) పరిధిలోని కోర్ అర్బన్ ఏరియాలో 1.2 కోట్ల మంది ప్రజలు నివసిస్తున్నారు. ఈ ప్రాంతం సాఫ్ట్వేర్, ఫార్మా రంగాలకు కేంద్రంగా ఉంది. చా ర్మినార్, హైదరాబాద్ బిర్యానీ, ముత్యాలకు హైదరాబాద్ ప్రసిద్ధి. ఓఆర్ఆర్ పరిధిలోని ఈ కోర్ అర్బన్ ఏరియాను సర్వీస్ సెకార్స్తో 100న్న నెట్ జీరోగా మార్పు చేయనున్నాం. ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా హైదరాబాద్ను తీర్చిదిద్దుతున్నాం. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం. ఇందులో ఏఐ సిటీ ఉంటుంది. యువత కోసం యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ నిర్మిస్తున్నాం. దావోసలో రూ.1,82,000 కోట్లకు పైగా పెట్టుబడులను సాధించాం. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును చేప ట్టాం. మూసీ ఒడ్డున 200 ఎకరాల్లో గాంధీ సరోవర్ను నిర్మిస్తున్నాం. మాకు తీరప్రాంతం లేదు. అందుకే.. డ్రైపోర్టులను నిర్మిస్తాం. వాటిని ఏపీలోని సీపోర్టులతో లింక్ చేస్తాం. హైదరాబాద్ వృద్ధి చెందితే.. తెలంగాణ రైజింగ్ సాధ్యమవుతుంది. రీజనల్ రింగ్రోడ్డు, రీజనల్ రింగ్ రైల్వేను నిర్మించాలని నిర్ణయించాం. ఇటీవల ఎనర్జీ పాలసీని తీసుకొచ్చి, ఈవీలపై ఉన్న అన్ని పన్నులను తొలగించాం. ఈవీల అమ్మకాల్లో తెలంగాణ తొలిస్థానంలో ఉంది. 3 వేల ఆర్టీసీ బస్సులను దశలవారీగా ఈవీగా మారుస్తున్నాం. ఔషధాలు, విత్తనాల ఉత్పత్తిలో తెలంగాణ ముందంజలో ఉంది" అని రేవంత్ రెడ్డి వివరించారు.

### ఫిబ్రవరి 4న సామాజిక న్యాయ దినం!

సమగ్ర కుల సర్వే చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని, దాన్ని అసెంబ్లీలోనూ ప్రవేశపెట్టామని రేవంత్రెడ్డి గుర్తుచేశారు. ఎస్సీ వర్గీకరణపైనా తీర్మానం చేశామన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న ఫిబ్రవరి 4ను సామాజిక న్యాయ దినోత్సవంగా నిర్వహిస్తామని ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ తాజా ఆర్థిక సర్వే ప్రకారం అత్యల్ప ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రం తెలంగాణ అని, గ్లోబల్ ఏఐ యూసేజ్ నివేదిక ప్రకారం ఏఐలో తామే మొదటి స్థానంలో ఉన్నామని గుర్తుచేశారు. తలసరి ఆదాయంలోనూ తెలంగాణ టాప్లో ఉందని, 2035 కల్లా తెలంగాణ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారితే.. అది దేశ వృద్ధికి ప్రయోజనం కాదా? అని ఆయన ప్రశ్నించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
సోమవారం 10 ఫిబ్రవరి 2025

# దయ,క్షమ,త్యాగం, దాన గుణాలు లేని వాళ్ళు రాజకీయాలకు అనర్హులు...

### పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ...

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
"రజోగుణం నుంచి ఆవిర్భవించిందే రాజకీయము". కోరికలను అదుపు చేసేవారు, కోరికలను ఆధీనంలోకి తీసుకునే వారే రాజకీయ నాయకులు. నీతి, నిజాయితీ, ఆదర్శం,ధర్మం ల గురించి తెలియని వాళ్ళు రాజకీయాలకు దూరంగా ఉండాలి. డబ్బు సంపాదించుకోవాలి, పెత్తనం చేయాలి, అధికారాన్ని దక్కించుకోవాలి,ఒక వర్గాన్ని నాశనం చేయాలి,ఇలా ఇలాంటి స్వార్ధ పూరిత,మోసపూరిత, కుట్రపూరితఆలోచనలు రాజకీయాలకు పనికిరావు. ఏదో ఒక రోజు చావు దెబ్బ తినక తప్పదు.
ఏ సమాజమైనా అభివృద్ధి చెందాలన్నా, పతనం కావాలన్నా ఆ సమాజ రాజకీయాల గుణాలు,లక్షణాలు, స్వభావాల ప్రభావాలే ప్రధాన పాత్ర పోషిస్తాయి అనేది జగమెరిగిన సత్యము. దీనికోసం సాక్ష్యాలు, రుజువులు అవసరమే లేదు.దీనికి వారి వారి మనస్సాక్షే సాక్ష్యము, రుజువులు. మనము ఇప్పటివరకు చాలా రాజకీయ పార్టీల వారిని చూశాము. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ, జనతాదళ్ పార్టీ, తెలుగుదేశం పార్టీ, తెలంగాణ రాష్ట్ర సమితి,ఆమ్ ఆద్మీ పార్టీ ఇలా ఏ రాజకీయ పార్టీని తీసుకున్న ఏమున్నది గర్వకారణము,అంతా అధికార దాహం, అహంకారం,డబ్బు దాహం,పదవి దాహం, గొడవలు,కొట్లాటలు, తన్నుకోడాలు, తిట్టుకోవడం, విమర్శలు,ప్రతి విమర్శలు లాంటివే కనబడుతాయి తప్ప, ఏ ఒక్క రాజకీయ పార్టీల వారిలో దయ, క్షమ,త్యాగం,దానం, సాహసం,ప్రయత్నం, పట్టుదల,వివేకం, విచక్షణ,సంయమనం, న్యాయం,ప్రేమ,ధర్మం లాంటివి ఏ ఒక్కరిలో కనపడకపోవడం నిజంగా అత్యంత విచారకర విషయమే. పైకి మాత్రం కొంగ జపం చేస్తూ మేము అన్ని వర్గాల వారిని,అన్ని ప్రాంతాల వారి శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని,ప్రజల క్షేమం, సంక్షేమం,శ్రేయస్సు కోసం పాటుపడతామని, ప్రజల బాగోగుల కోసమే మేము రాజకీయాలలోకి వచ్చామని చెప్తుంటారు.అయితే చివరకు తెలిసేది ఏమిటంటే వారి మనసంతా విషము, మోసము అవినీతి, ద్వేషము,పగ- ప్రతీకారాలు,కుట్రలు, కుతంత్రాలు, అసూయలు, వ్యసనాలు,వాంఛలు లాంటివి బయటపడటం కారణంగా వారికి వారే నాశనం కావడమే కాక, వారు నిర్మించిన సమాజాన్ని కూడా నాశనం వైపు తీసుకెళ్తున్నారు.దీని కారణంగా ఆ సమాజంలో ఉన్న ప్రజలే కాదు,ప్రజలతో పాటు నివసిస్తున్న ఇతరత్రా జీవుల అస్తిత్వానికి కూడా ముప్పు ఏర్పడుతున్నది. అందుకే రాజకీయ నాయకులు అందరూ నీతివంతంగా, ఆదర్శవంతంగా, న్యాయబద్ధంగా, ధర్మబద్ధంగా తమ జీవితాలను మలచుకొని రాజకీయాల్లోకి రావాలని




పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధ్యక్షుడు సదానంద రెడ్డి ప్రజల తరఫున మీడియా ముఖంగా అన్ని రాజకీయ పార్టీల వారిని కోరుతూ హెచ్చరిస్తున్నాడు.

## మహా పడి పూజలో పాల్గొన్న అందే బాబయ్య..



**ప్రజావినికిడి,(షాద్ నగర్ ):**
ఆదివారంరోజు పరుఖ్ నగర్ బీజేపీ మండల అధ్యక్షులు సురేష్ గారి ఆధ్వర్యంలో రంగంపల్లి లో ఏర్పాటు చేసిన మహాపడి పూజలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య గారు,ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ గారు,గుడ్డి మల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ గారు,బొట్టు వెంకటేష్ గారు బిజెపి నాయకులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ గారు కృష్ణ గారు రవి సత్యం తదితర నాయకులు పాల్గొన్నారు.




## పంజాగుట్టలో ఆస్తి కోసం వ్యాపారవేత్త దారుణ హత్య..




హైదరాబాద్ ప్రజావినికిడి:
సిటీలోని పంజాగుట్టలో వ్యక్తి దారుణ హత్యకు గురైయ్యాడు. ఆస్తి కోసం పారిశ్రామికవేత్త వీసీ జనార్ధన్ రావును సొంత మనవడు కీర్తితేజ హత్య చేశాడు. ఇటీవల జనార్ధన్ రావు తన కంపెనీలో ఒక మనవడికి డైరెక్టర్ పోస్ట్ ఇచ్చినట్లు సమాచారం. తనకు కూడా డైరెక్టర్ పోస్ట్ కావాలని కీర్తితేజ డిమాండ్ చేశాడు.చెడు వ్యసనాలకు బానిసైన కీర్తితేజకు జనార్ధన్ రావు డైరెక్టర్ పోస్ట్ ఇవ్వలేదని తెలుస్తోంది. దీంతో తాతపై కోపం పెంచుకున్న మనవడు కీర్తితేజ కత్తితో దాడి చేశాడు. ఏకంగా 73 సార్లు కత్తితో పొడిచి చంపాడు. బాధితుల ఫిర్యాదుతో ఈ ఘటన కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## షాద్ నగర్ పట్టణ బిజెపి అధ్యక్షుడు హరి భూషణ్ పటేల్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చిన ఎంపీ డీకే అరుణ..

ప్రజావినికిడి,(షాద్ నగర్):
మొన్న షాద్ నగర్ పట్టణంలోని శాస్త్ర స్కూల్లో బిల్లింగ్ పైనుండి దూకి మృతి చెందిన విద్యార్థి నీరజ్ తండ్రి షాద్ నగర్ పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు హరిభూషణ్ పటేల్ కుటుంబ సభ్యులను ఉమ్మడి పాలమూరు ఎంపీ డీకే అరుణ పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్భంగా హరి భూషణ్ తన కుమారుడు మృతి చెందిన విషయాన్ని ఎంపీ డీకే అరుణకు వివరించారు.నీరజ్ మృతి పట్ల ఎంపీ డీకే అరుణ విచారం వ్యక్తం చేస్తూ సంతాపం తెలిపి,మృతికి సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకొని, హరిభూషణ్ పటేల్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా షాద్ నగర్ పట్టణానికి చెందిన పలుకు బిజెపి నాయకులు హరిభూషణ్ పటేల్ ఇంటికి విచ్చేశారు.



## దీపక్ రెడ్డికి స్వాగతం పలికిన కేశబోయిన శ్రీధర్



ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):
భారతీయ జనతా పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా నూతన అధ్యక్షులుగా నియమితులై బీజేపీ నగర కార్యాలయంలో జిల్లా అధ్యక్షులుగా ప్రమాణస్వీకారం చేసేందుకు ర్యాలీగా వెళ్తున్న లంకల దీపక్ రెడ్డికి హిమాయత్ నగర్ లో ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కేశబోయిన శ్రీధర్ మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆయన పేర్కొన్నారు.

## ఆడపిల్లల చదువు అంటే మాములు కాదు

### జస్టిస్ జీ.రాధారాణి




ప్రజావినికిడి,(అంబర్ పేట్):
నేటి కాలంలో ఆడపిల్లల చదువు అంటే మాములు కాదనీ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జీ.రాధారాణి అన్నారు. హైదరాబాద్ బర్కత్ పుర శ్రీమతి ఏ. శ్యామలా దేవి డిగ్రీ కాలేజ్ఫర్ ఉమెన్ ఆధ్వర్యంలో తెలంగాణ యువతి మండలిలో వార్షికోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జీ.రాధారాణి, బోర్డ్ ఆఫ్ స్టడీస్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ చైర్పర్సన్ పరిమల కులకర్ని హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ,ప్రతి ఒక్కరి జీవితంలో బాగుపడాలంటే ముందుగా హార్డ్ వర్క్ చేయాలని,లైఫ్లో డిసిప్లీన్ గా ఉండాలని సూచించారు. విద్యార్థులు తెల్లవారు జామునలేచి చదువుతే ఎంతో జాపకం ఉంటుందని అన్నారు. ప్రకృతి వాతావారణాన్ని ఆస్వాదించాలన్నారు. ఆడపిల్లలు చదువు అంటే మాములు కాదు సావిత్రి బాయి పూలేలా ఉండాలన్నారు.పెండ్లికి అయ్యే ఖర్చు చదువులో పెడితే ఉద్యోగం సంపాదించి జీవితం అంతా బాగుంటామని హితవు పలికారు.కాలేజీ సాంస్కృతిక కార్యక్రమాలను చూస్తే తన బాల్యం గుర్తుకు వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ యువతి మండలి అధ్యక్షురాలు ఆర్.పద్మజ మల్లికార్జున్,సెక్రటరీ నివేదిత కుమార్, కరస్పాండెంట్డీ.వసుంధర,కళాశాల ప్రిన్స్పల్ బీ.లావణ్య కుమారి, మండలి సభ్యులు, విద్యార్థుల తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామదేవతల ఆశీస్సులు గ్రామాలకు రక్ష..

**కందివనం గ్రామంలో మైసమ్మ బొడ్రాయి ప్రతిష్టాపన పూజ కార్యక్రమాలు..**

**విగ్రహాల ప్రతిష్టాపన సందర్భంగా జరుగుతున్న ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**





ప్రజావినికిడి,(నందిగామ):
ఒక గ్రామం బాగుండాలంటే, గ్రామ ప్రజలు సురక్షితంగా ఉండాలంటే, గ్రామంలోని ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే, గ్రామంలో రైతుల పంటలు సమృద్ధిగా పండాలంటే, గ్రామానికి ఏ రకమైన అరిష్టం దాపురించకుండా ఉండాలని గ్రామాలలో గ్రామ దేవతల విగ్రహాలు,బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమాలు జరపడం ఆనవాయితీ అని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు.ఫరూక్నగర్ మండలం కందివనం గ్రామంలో మైసమ్మ మరియు బొడ్రాయి విగ్రహాల ప్రతిష్టాపనకు సంబంధించి ఈరోజు జరిగిన ఆవాహిత మంటవ హవనాలు, అంకురార్పణ, పంచామృత అభిషేకాలు, మహాస్నపనం ధాన్యాధివాసం వంటి వివిధ పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేద పురోహితుల ఆశీర్వాదాలు అందుకున్న తర్వాత ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామదేవతల ఆశీస్సులు గ్రామాలకు రక్షగా ఉంటాయని, గ్రామ దేవతల పూజ ఫలితం గ్రామంలోని ప్రజలందరిపై ఉంటుందని, విగ్రహాల ప్రతిష్టాపన పూజల వలన గ్రామాభివృద్ధి జరుగుతుందని, ప్రజలలో ఆధ్యాత్మిక భావం పెరుగుతుందని, ప్రజలందరూ సఖ్యతగా ఉండే గుణం కలుగుతుందని, ఆయా గ్రామ దేవతల ఆశీస్సులు వలన పాడిపంటలు సమృద్ధిగా పండుతాయి అని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ శివజ్యోతి,పార్టీ ప్రెసిడెంట్ శంకరయ్య గౌడ్,జనార్దన్ గౌడ్,బిఆర్ఎస్ నాయకులు అప్రము నాయక్,శివశంకర్, రమేష్ ముదిరాజ్, ఆంజనేయులు, పెంటయ్య,వెంకట్ రెడ్డి,దానని రాజు, వెంకటేష్,రాజు, నాగరాజు,రవి కుమార్ కృష్ణ రెడ్డి లక్ష్మణ్ నాయక్ సత్య నారాయణ వెంకటేష్ శ్రీనివాస్ లింగం సురేష్ కుమార్ బాల్ రాజ్ శ్రీశైలం,గుట్ట రాజు, అనుమరి రాజు,సుధీర్, మధు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ తల్లీ . శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లీ జాతర..





ప్రజావినికిడి(కుత్బుల్లాపూర్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సూరారం శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ తల్లీమరియు శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లీ జాతర మహొత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ:సంతోషాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి,సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సంతోష్ ముదిరాజ్,130 డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,నిఖిల్ రెడ్డి, సురేందర్ రెడ్డి,శ్రీశైలం యాదవ్,కరణ్, హరికిరణ్, భాస్కర్ రెడ్డి,నర్సింహా రెడ్డి, రాజు చారీ,నగేష్ రెడ్డి, తులసి,మౌనిష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పండుగల సాయన్న ఒక చరిత్ర



## చైతన్యానికి పునాదిగా పండుగ సాయన్న విగ్రహావిష్కరణ - దమ్ము ధైర్యం ధీరత్వం కలవారు ముదిరాజులు..

**ముదిరాజులు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఉపాధిపరంగా ఉద్యోగ పరంగా ఎదగాలి..**

**విగ్రహాలు పెట్టడం కాదు వారి ఆశయాలకు అనుగుణంగా మనం నేర్చుకోవాలి..**

**భారతదేశపు గొప్ప సామాజికవేత్త, సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే**

**కొందరు స్వార్థ రాజకీయ నాయకుల వల్లే పోరాటాలు పుట్టుకొస్తాయి**

**అలా పోరాటాల నుంచి పుట్టుకొచ్చిన వీరుడే పండుగ సాయన్న**

**విగ్రహావిష్కరణ సభలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్...**

ప్రజావినికిడి,(షాద్ నగర్):
కొంతమంది స్వార్థం వలన,కొంతమంది స్వార్థ రాజకీయ నాయకుల వలన సమాజంలో అశాంతి కి గురైనప్పుడు పోరాటాలు పుట్టుకొస్తాయని, బడుగు బలహీన వర్గాల కోసమే పోరాటం చేసి, ధైర్యంగా పెత్తందారులను ఎదుర్కొని ఎదుర్కొని, వారి దగ్గర దోచి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన ఏకైక పోరాటయోధుడు ముదిరాజ్ పండుగ సాయన్న అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మహల్ ఎలికట్టలో ఈరోజు ముదిరాజ్ పోరాట యోధుడు, తెలంగాణ రాబిన్ హుడ్ పండుగల సాయన్న, సామాజికవేత్త సంఘసంస్కర్త, విద్యా ప్రదాత మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముందు తాలూకా ముదిరాజ్ సంఘం నాయకులు షాద్ నగర్ పట్టణంలో జ్యోతి ప్రజ్వలన గావించి అక్కడి నుండి బైకులపై ర్యాలీగా బయలుదేరి మహల్ ఎలికట్టకు చేరుకున్నారు. అనంతరం ముఖ్య అతిథులతో పాటు, ఆరు మండలాల ముదిరాజు సంఘం అధ్యక్షులు, ముదిరాజ్ సంఘం ముఖ్య నాయకులు, తాలూకా ముదిరాజ్ సంఘం నాయకులు విగ్రహాలను ఆవిష్కరింపజేసి పూలమాలలు వేసి విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ముదిరాజ్ సంఘం తాలూకా యువత అధ్యక్షుడు శ్రీధర్ వర్మ ముదిరాజ్ సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదిక పైకి ముఖ్య అతిథులు అందరినీ కరతాల ధ్వనులతో ఆహ్వానించారు. అనంతరం జరిగిన సభలో
కంటెస్టెంట్ ఎంపి నీలం మధు, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, గుడిమల్కాపూర్ మార్కెట్ చైర్మన్ తలారి వెంకటేష్,అందే బాబయ్య,మంగ వెంకటేష్,అంచె రాములు, పసుల ప్రశాంత్ ముదిరాజులు మాట్లాడుతూ,
తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న ముదిరాజుల అందరూ ఐక్యంగా ఉండాలని, సోదర భావంతో మెలగాలని, పార్టీలకతీతంగా అందరూ కలిసిమెలిసి ఉండాలని, ముదిరాజులందరూ రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఉద్యోగ పరంగా ఉపాధి పరంగా అభివృద్ధి పరంగా బాగా ఎదగాలని, ముదిరాజులలో తక్కువగా ఉన్న విద్య శాతాన్ని పెంచి, ప్రస్తుతం పిల్లలను బాగా చదివించి ఉన్నత విద్య అభ్యసించే విధంగా ప్రోత్సహించాలని, చట్టసభలలో ఎన్నికై తమ వాదాన్ని చాటాలని, షాద్నగర్ పట్టణంలోని మొట్టమొదటి పండుగల సాయన్న విగ్రహాన్ని మనం ఏర్పాటు చేశామని, పండుగ సాయన్న ఆశయాలను సాధించే విధంగా ముదిరాజ్ లందరూ నడుచుకోవాలని, ఎంతో ధైర్యవంతులమైన ముదిరాజుల మందరము ధైర్యంగా పోరాడి, మనకున్న అవకాశాలను చేజిక్కించుకుని రాజకీయంగా ఎదగాలని,
ఉమ్మడి పాలమూరు జిల్లాను పండుగల సాయన్న జిల్లాగా పేరు మార్చాలని, షాద్నగర్ పట్టణంలో ముదిరాజ్ సంఘ భవనానికి స్థలం బిల్డింగ్ నిర్మాణానికి అవసరమైన సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు విన్నవించారు.
అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ,
75 సంవత్సరాల భారతదేశ స్వాతంత్ర చరిత్రలో మహానుభావులు, నిస్వార్థ నాయకులు అయినటువంటి మహాత్మా గాంధీ మోతిలాల్ నెహ్రూ జవహర్లాల్ నెహ్రూ సర్దార్ వల్లభాయ్ పటేల్ బాలగంగాధర్ తిలక్ సుభాష్ చంద్రబోస్, విభిన్న కులాలు విభిన్న మతాలు విభిన్న వర్గాలు విభిన్న భాషలకు నిలయ మైనటువంటి భారతదేశంలోని ప్రతి మనిషికి స్వేచ్ఛ సమానత్వం సామాజికంగా ఆర్థికంగా ఉపాధిపరంగా ఉద్యోగపరంగా రాజకీయపరంగా ఎదగాలని సదుద్దేశంతో అత్యంత సరళంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి అందరికీ సమాన హక్కులు కల్పిస్తే కొందరు స్వార్థ రాజకీయ నాయకుల దుర్బుద్ధి ప్రమేయంగా పోరాటాలు ఏర్పడుతున్నాయని, అలా పోరాటాల ఫలితంగా బడుగు బలహీన వర్గాల కోసం పెత్తందారులపై ధైర్యంగా పోరాడి బీద బిక్కి బడుగు బలహీన వర్గాలకు తనకున్నదంతా పంచిపెట్టిన త్యాగమూర్తి పోరాటయోధుడు తెలంగాణ రాబిన్ హుడ్ పండుగల సాయన్న అని అన్నారు. రాష్ట్ర జనాభాలోని అత్యధికంగా జనాభా గల ముదిరాజులంతా పార్టీలకతీతంగా ఐక్యంగా ఉండాలని, తాను కూడా ముదిరాజుల ఓట్లతోనే గెలిచానని, ఎలక్షన్లప్పుడు స్వార్థ రాజకీయ నాయకులు ప్రలోభపెట్టే ప్రలోభాలకు లొంగకుండా నిస్వార్థమైన రాజకీయ నాయకులకు ఓటు వేసి గెలిపించుకొని ముదిరాజుల ఐక్యతను చాటుకోవాలని, ముదిరాజులంతా ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా విద్యాపరంగా ఉపాధి పరంగా ఉద్యోగ పరంగా సమాజంలో ఎదగాలని, సమస్యలపై ధైర్యంగా పోరాడాలని, కొందరు నాయకులు చేస్తున్న అన్యాయాలపై ఎదురొడ్డి పోరాడాలని, పండుగ సాయన్న పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలని, పండుగ సాయన్న చరిత్రలో నిలవడానికి ఆయన చూయించిన ధైర్యము, చేసిన పోరాటమే అన్నారు. ఆనాడు పెత్తందార్ల వలన బడుగు బలహీన వర్గాలు నష్టపోతుంటే, ఎక్కడ భయపడకుండా తను ఒక్కడే పెత్తందారులతో పోరాడి బక్క చిక్కిన బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన పండుగ సాయన్న పోరాట ప్రతిమను మనం ఆదర్శంగా తీసుకొని, స్వార్థ రాజకీయ నాయకుల కుయుక్తులకు లొంగకుండా దమ్ము ధైర్యంతో పోరాడి చట్టసభల్లో నిలిచి గెలిచి ముదిరాజుల సత్తా చాటాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఈరోజు టెక్నాలజీ పరంగా మనకు అన్ని వసతులు ఉన్నప్పటికీ, ధైర్యంగా మన ముందుకు పోలేకపోతున్నామని, కొంతమంది స్వార్థ రాజకీయ నాయకులను వ్యతిరేకించలేకపోతున్నామని, కొందరు స్వార్థ రాజకీయ నాయకులకు అణిగిమనిగి ఉంటున్నామని, కొందరు స్వార్థ రాజకీయ నాయకుల మోచేతి నీళ్లు తాగుతున్నామని, కేవలం ముదిరాజులకే కాకుండా అన్ని బలహీన బడుగు వర్గాల కోసం ధైర్యంగా పోరాడిన పండుగ సాయన్నను మనం ఆదర్శంగా తీసుకుని రాజకీయంగా ఎదగాలని, స్వార్థ రాజకీయ నాయకుల ప్రలోభాలకు కుయుక్తులకు లొంగకూడదని, ఐకమత్యంతో కలిసి అనుకున్న పనులను సాధించాలని అన్నారు. ఈరోజు పండుగ సాయన్న జ్యోతిరావు పూలే విగ్రహాన్ని మన గ్రామంలో ఏర్పాటు చేసుకున్నామంటే పండుగ సాయన్న లోని ధైర్యాన్ని, జ్యోతిరావు పూలే ప్రసాదించిన విద్యను మన మనస్ఫూర్తిగా ఆశయ సాధనలోనికి తీసుకువచ్చి అవలంబించాలన్నారు. సమాజంలోని నిర్లక్ష్యాన్ని వెలికి తీయడానికి,ప్రజల్లోని భయాన్ని పారద్రోలడానికి, సంఘటితంగా ఏకమవడానికి ఇలాంటి విగ్రహాలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. విగ్రహాల ఏర్పాటును ఎందుకు చేసుకున్నాం అని మనల్ని మనం ప్రశ్నించుకుంటూనే దానికి సమాధానం దొరుకుతుందని, ఆ సమాధానాన్ని మనం ఆచరణలో పెట్టుకోవాలని అందరికీ సూచించారు.అదే విధంగా సమాజంలో ముదిరాజుల అందరూ తలెత్తుకొని తిరగాలన్న, రాజకీయపరంగా ఎదగాలన్న, ఉద్యోగ ఉపాధి రంగాల్లో స్థానం సంపాదించాలన్న, సమాజంలో మనం ధైర్యంగా బతకాలన్న చదువు ఒక్కటే ముఖ్యమని,కాబట్టి అందరూ విద్యను అభ్యసించాలన్నారు.
కంటెస్టెడ్ ఎంపీటీసీ నీలం మధు గురించి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ రాజకీయపరంగా ఉగ్రూ తలుగుతున్న నవ యువ నాయకుడు నీలం మధు అంటూ,ఆయన ఒక్కసారి అన్న చట్టసభల్లో అధ్యక్ష అని పిలవడం నేను చూడాలని అన్నారు. ముదిరాజులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ఇప్పటికే ముదిరాజ్ కార్పోరేషన్ ఏర్పాటు చేశామని, నా రాజకీయ జీవితంలో ఎంతో మంది ముదిరాజులకు సర్పంచులుగా ఎంపిటిసిలుగా ఎన్నో అవకాశాలు ఇచ్చానని, ఇక ముందు కూడా ఇస్తానని నీతిగా నిజాయితీగా మనస్ఫూర్తిగా స్వార్థం లేకుండా రాజకీయాలు చేయాలని ఐక్యతతో ఉండి ముదిరాజులను చైతన్యవంతులను చేస్తూ,విద్యా ప్రాప్తి వలన మనం కూడా చైతన్యవంతులమై ఉండాలని అన్నారు. ఇంకా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ,అంతే బాబన్న చాలా మంచి వ్యక్తి అని,



రాజకీయపరంగా ఆయన చాలా ఎత్తుకు ఎదగాలని,ఆయనను ఒక్కసారైనా ఎమ్మెల్యేగా చూడాలని,ఆయనను ఎమ్మెల్యే చేసే బాధ్యత ముదిరాజుల దేనని అన్నారు.ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎంపీ నీలం మధు, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్, గుడిమల్కాపూర్ మార్కెట్ చైర్మన్ తలారి వెంకటేష్, అందే బాబయ్య,మంగ వెంకటేష్ అంచె రాములు,శ్రీధర్ వర్మ ముదిరాజ్,పూజారి, లతోపాటు మహల్ ఎలికట్ట ముదిరాజ్ నాయకులు, నియోజకవర్గ ఆరు మండలాల ముదిరాజ్ అధ్యక్షులు,తాలూకా ముదిరాజ్ సంఘం నాయకులు,మహల్ ఎలికట్ట ముదిరాజు ప్రజలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపేట్ లో కెవిఆర్ కమాన్ ను ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి




ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ లోని కేవిఆర్ కాలనీ వాసులు నూతనంగా ఏర్పాటు చేసుకున్న కెవిఆర్ కమాన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.ఈ కార్యక్రమంలో సీనియర్ బొంగునూరి కిషోర్ రెడ్డి,కోలన్ శ్రీనివాస్ రెడ్డి, దూసకంటి పద్మ రావు,శామీర్పేట్ ప్రకాష్, క్యాసరం సత్యనారాయణ, మహేందర్ వంశీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ భ్రమరాంభికా సమేత మల్లిఖార్జున స్వామి శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



ప్రజా వినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ లో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ భ్రమరాంభికా సమేత మల్లిఖార్జున స్వామి మరియు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతరలో పాల్గొన్నారు..అనంతరం గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి...ఒగ్గు కళాకారుల సన్నిధిలో మల్లన్న స్వామి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ,మల్లిఖార్జున స్వామి కృప,ఎల్లమ్మ తల్లి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని కోరారు.ఒగ్గు కథలు, పోతరాజుల నృత్యలు చూస్తుంటే మనస్సుకు శాంతి చేకూరుతుంది అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవాదాయశాఖ చాలా అభివృద్ధి చెందుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి,ఏనుగుల కృష్ణారెడ్డి, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, మాధవరెడ్డి,నిజాంపేట్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కడియాల ఇందిర, నరసింహారెడ్డి,వడ్ల నాగేష్ చారి,గిరిజ కుమారి,సిహెచ్ శ్రీదేవి,చౌడ శ్రీనివాస్,కూన రఘు గౌడ్, ప్రభాకర్ రెడ్డి,నాగిళ్ళ శ్రీనివాస్,చంద్రయ్య,ఉల్పి శామ్,మోటే శ్రీనివాస్,రమేష్ మంజుల్కర్,పులి సందీప్ గౌడ్,మొహమ్మద్ షాకీర్,గుమస్తా మధు,సుజీత్ రెడ్డి,చోటు తదితరులు పాల్గొన్నారు.

# సన్నవడ్లకు బోనస్ బోగస్సే

**కోతలు, వాతలు లేకుండా రైతులు పండించినప్రతి పంటను కొనుగోలు చేయాలి**

**సన్నాలకు బోనస్ బోగస్**

**రాష్ట్రవ్యాప్తంగా పొద్దు తిరుగుడు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి**

**ఎంఎల్ఏ హరీశ్‌రావు**



హైదరాబాద్ ప్రజావినికిడి: బిఆర్ఎస్‌ది అసలు పాలన అయితే కాంగ్రెస్‌ది కొసరు పాలన అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎంఎల్ఏ తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌ను తుంగలో తొక్కి ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతోందని మండిపడ్డారు. అన్ని రకాల వడ్లకు బోనస్ ఇస్తామని ఎన్నికల ముందు చెప్పి ఎన్నికల అనంతరం సన్నవడ్లకే బోనస్ ఇస్తామని సిఎం రేవంత్‌రెడ్డి మాటా మార్చారని గుర్తు చేశారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ 48 గంటల లోపు సన్నవడ్ల బోనస్ డబ్బులను జమ చేస్తామని గొప్పగా చెప్పి 48 రోజులు గడుస్తున్నా ఆ డబ్బులను రైతుల ఖాతాలలో జమ చేయలేదన్నారు. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రూ.432 కోట్ల సన్న వడ్ల డబ్బులను రైతులకు బాకీ పడిందన్నారు.బోనస్ డబ్బుల కోసం రైతులు కలెక్టర్ల, వ్యవసాయ శాఖ అధికారుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. రైతు బం ధు సైతం ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి ఇచ్చే రూ.6 వేలు సైతం సరిగ్గా ఇవ్వడం లేదన్నారు. రైతుబంధుతో పాటు రుణమాఫీ, బోనస్ డబ్బులు లాంటి అనేక కాం గ్రెస్ అమలు చేయకుండా రైతులను మోసం చేస్తోందన్నారు. కంది రైతులపై సర్కార్ పగపట్టిందని, రైతులు పండించిన కంది పంట మూడు క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామనడం సిగ్గుచేటని మండిపడ్డారు. రైతులు పండించిన కంది పంట మొత్తం మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాని డిమాండ్ చేశారు. క్రాప్ బుకింగ్‌లో పేర్లు తప్పిపోయిన రైతులకు సైతం అనుమతి ఇవ్వాలన్నారు.
వ్యవసాయ శాఖ అధికారులు చేసిన తప్పులకు రైతులను బలి చేయవద్దని సూచించారు. పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించి కొనుగోలు చేయాలన్నారు. ఆయిల్ పామ్ పంటలను ప్రోత్సహించి రైతులు పండించిన పంటలను తక్షణమే కొనుగోలు చేయాలన్నారు. కాంగ్రెస్ అంటేనే కోతల ప్రభుత్వమని తెలిపోయిందన్నారు. అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనలో అసంతృప్తిగా ఉన్నారని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తగిన గుణపాఠం చెప్పడానికి ఎదురు చూస్తున్నారని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలతో పాటు పంటలకు మద్దతు ధర అందించాలని ముఖ్యమంత్రికి తాను రాసిన లేఖను విలేఖరుల ఎదుట ప్రదర్శించారు. విలేకరుల సమావేశంలో ఎంఎల్‌ఎసి యాదవరెడ్డి, పార్టీ నాయకులు కడవేర్గు రాజనర్సు, కొండం సంపత్‌రెడ్డి, పూజల వెంకటేశ్వర్‌రావు ఉన్నారు.

# మా కాలనీలో హాస్టళ్లు వద్దంటూ ఎస్సార్ నగర్ లో బ్యానర్లు

**ఎస్సార్ నగర్ లో**

**ఇబ్బడిముబ్బడిగా హాస్టళ్ల ఏర్పాటు**

**హాస్టళ్ల నిర్వహణతో కాలనీ వాసులకు ఇక్కట్లు**

**అనుమతులు లేని హాస్టళ్ల నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్న కాలనీ వాసులు**




హైదరాబాద్ ప్రజావినికిడి:
హైదరాబాద్‌లోని ఎస్ఆర్ నగర్ ఈడబ్ల్యూఎస్ కాలనీలో హాస్టళ్ల ఏర్పాటును వ్యతిరేకిస్తూ కాలనీ వాసులు బ్యానర్లు ఏర్పాటు చేయడం చర్చనీయాంశమైంది. కాలనీలో ఇటువంటి బ్యానర్లు ఎందుకు ఏర్పాటు చేయాల్సి వచ్చిందంటే.. ఇక్కడ గతంలో హౌసింగ్ బోర్డు నిర్మించిన ఇళ్లన్నీ దాదాపు వంద గజాలలోపే ఉన్నాయి. అంతేకాకుండా ఇక్కడ రోడ్ల వెడల్పు కూడా తక్కువగా ఉండటంతో ఈ కాలనీ నివాసయోగ్యానికి మాత్రమే అనుకూలంగా ఉంటుంది. ఎటువంటి వ్యాపార కార్యకలాపాలకు ఇది సాధ్యం కాదు.అయితే, ఈ మధ్య కాలంలో కాలనీలో లెక్కకు మించి హాస్టల్స్ వెలుస్తుండటంతో స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ప్రస్తుతం ఇక్కడ ఉన్న మౌలిక వసతులు కాలనీ వాసులకు మాత్రమే సరిపోయేలా ఉన్నాయి. హాస్టల్స్ నిర్వహణతో ఒక్కో హాస్టల్ లో కనీసం 50 మందికి పైగా ఆశ్రయం పొందుతుండటంతో కాలనీలో సమస్యలు మరింత పెరిగినట్లు తెలుస్తోంది. ఇరుకుగా ఉన్న హాస్టల్ గదులలో ఇమడలేక యువకులు అర్ధరాత్రి వరకు రోడ్లపైన కాలక్షేపం చేయడం, రహదారులపై పెద్ద సంఖ్యలో ద్విచక్ర వాహనాలను పార్కింగ్ చేస్తుండటం స్థానికులకు ఇబ్బందిగా మారుతోంది.
ఈ సమస్యలపై పలుమార్లు జీహెచ్ఎంసీ, జలమండలి, పోలీస్ శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఎటువంటి స్పందన లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో కాలనీలో హాస్టళ్లు అనుమతించబడవంటూ బ్యానర్లు ఏర్పాటు చేశారు. ఇప్పటికే పదికి పైగా హాస్టళ్లు కాలనీలో ఉండగా, మరికొన్ని ఈ తరహా నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలుస్తోందని కాలనీ వాసులు చెబుతున్నారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు జరుగుతున్న హాస్టల్ భవనాలపై చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు. ఈ విషయంపై త్వరలో జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులను కలిసేందుకు కాలనీ వాసులు సిద్ధమవుతున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# సీఎం రేసులో ఆ ముగ్గురు...
## మహిళలు, ఎంపీల పేర్లు సైతం పరిశీలనలో

**న్యూఢిల్లీ:** అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించడంతో పార్టీ అధిష్ఠానం ఎవరిని ముఖ్యమంత్రిగా ఎంపిక చేస్తుందనే ఊహాగానాలు ఊపందుకుంటున్నాయి. అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వానికి ప్రజలు ఉద్వాసన చెప్పి బీజేపీని 70 సీట్లలో 48 సీట్లు గెలిపించారు. ఆప్ కేవలం 22 సీట్లకే పరిమితమైంది.

**సీఎం రేసులో ముగ్గురు**

కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు బీజేపీ కేంద్ర నాయకత్వం కసరత్తు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో సీఎం రేసులో ముగ్గురు నేతల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఈ ముగ్గురిలో పర్వేష్ వర్మ ముందున్నారు. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి దివంగత సాహిబ్ సింగ్ వర్మ కుమారుడైన పర్వేష్ వర్మ న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అరవింద్ కేజ్రీవాల్‌పై గెలిచారు. పార్టీ సీనియర్ నేతలందరితోనూ ఆయనకు సత్సంబంధాలు ఉన్నాయని, హిందుత్వ వాదాన్ని బలంగా వినిపిస్తుంటారని ఆయనకు పేరుంది. అయితే, బీజేపీ ఢిల్లీ విభాగం సీనియర్ నేతలు పలువురు కూడా ఈసారి ఎన్నికల్లో గెలుపొందారు. దీంతో మరికొందరు కూడా సీఎం పదవిని ఆశిస్తున్నారు.

**ఆశిష్ సూద్, పవన్ శర్మ**

సీనియర్ నేతలు ఆశిష్ సూద్, పవన్ శర్మ కూడా సీఎం రేసులో ఉన్నట్టు తెలుస్తోంది. ఆశిష్ సూద్ బీజేపీ రాష్ట్ర విభాగం మాజీ సెక్రటరీ జనరల్ (ఆర్గనైజేషన్)గా పనిచేశారు. జనక్‌పురి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయన 68,986 ఓట్ల ఆధిక్యంతో ఈ ఎన్నికల్లో గెలుపొందారు. బీజేపీ హయాంలో సౌత్ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లో అడ్మినిస్ట్రేషన్ వ్యవహారాల్లో గట్టి అనుభవం సాధించారని చెబుతున్నారు. గోవాకు బీజేపీ ఇన్‌చార్జిగా, జమ్మూ కశ్మీర్ యూనిట్ కో-ఇన్‌చార్జిగా ఆయన ఉన్నారు. కాగా, ఉత్తమ్ నగర్ నియోజకవర్గం నుంచి పవన్ శర్మ పోటీ చేసి 1,03,613 ఓట్ల ఆధిక్యంతో భారీ విజయం సాధించారు. బీజేపీ అసోం కో-ఇన్‌చార్జిగా ఆయన ఉన్నారు. సీఎం రేసులో శర్మ కూడా



ఉన్నట్టు పార్టీ నేతలు తెలిపారు.

**ఇతర నేతల్లో...**

కాగా సీఎం పదవిని చేపట్టేందుకు అవకాశం ఉన్న సీనియర్ నేతల్లో ఢిల్లీ బీజేపీ మాజీ అధ్యక్షులు విజేంద్ర గుప్తా, సతీష్ ఉపాధ్యాయ్ ఉన్నారు. రోహిణి నియోజకవర్గం నుంచి విజేంద్ర గుప్తా 37,000 ఓట్లతో హ్యాట్రిక్ గెలుపుసాధించారు. గత ఢిల్లీ అసెంబ్లీలో విపక్ష నేతగా పనిచేశారు. సతీష్ ఉపాధ్యాయ్ న్యూఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎన్‌డీఎంసీ) వైస్‌చైర్మన్‌గా ఉన్నారు. ఆయన మాలవీయ నగర్ నియోజక వర్గం నుంచి 39,000 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. ఆర్ఎస్ఎస్‌తో ఆయనకు సన్నిహిత సంబంధాలున్నాయి. పార్టీ మధ్యప్రదేశ్ యూనిట్ కో-ఇన్‌చార్జిగా కూడా ఉపాధ్యాయ్ ఉన్నారు.

**మహిళా అభ్యర్థులు**

మహిళా అభ్యర్థులకు ముఖ్యమంత్రిగా బీజేపీ అధిష్ఠానం ప్రాధాన్యత ఇచ్చినట్లయితే పలువురు పరిశీలనకు వచ్చే అవకాశాలున్నట్టు చెబుతున్నారు. వీరిలో షిఖా రాయ్ ఒకరు. ఆప్ కీలక నేత సౌరభ్ భరద్వాజ్‌పై గ్రేటర్ కైలాస్ నియోజకవర్గం నుంచి 3,188 ఓట్ల ఆధిక్యంతో ఆయన గెలిచారు. రేఖా గుప్తా పేరు కూడా ప్రచారంలో ఉంది. షాలిమార్ బాగ్ నియోజకవర్గం నుంచి ఆప్ అభ్యర్థి బందన కుమారిపై 29,000 ఓట్ల ఆధిక్యంతో రేఖా గుప్తా గెలుపొందారు.

**ఎంపీలకు అవకాశమిస్తే..**


కాగా, ఎమ్మెల్యేలు కాకుండా ఇతరుల వైపు బీజేపీ అధిష్ఠానం మొగ్గుచూపితే సీఎం పదవికి కొందరు ఎంపీల పేర్లు పరిశీలించే అవకాశం ఉంది. వీరిలో ఈస్ట్ ఢిల్లీ ఎంపీ, కేంద్ర మంత్రి హర్ష్ మల్హోత్రా, నార్త్ ఈస్ట్ ఢిల్లీ ఎంపీ, పూర్వాంచల్ నేత మనోజ్ తివారి పేరు పరిశీలించవచ్చు.

# టెక్నికల్ అద్భుతం... న్యూ పంబన్ రైల్వే బ్రిడ్జి

తమిళనాడు సమీపంలో సముద్రంలో ఉన్న రామేశ్వరం ప్రాంతాన్ని ప్రధాన భూభాగంతో అనుసంధానించేలా నిర్మించిన టెక్నికల్ అద్భుతంగా న్యూ పంబన్ రైల్వే బ్రిడ్జిని అభివర్ణించవచ్చు. త్వరలోనే ఈ బ్రిడ్జిపై రాకపోకలు ప్రారంభం కానున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ ఈ అత్యాధునిక వారధిని ప్రారంభించనున్నారు. ఇది దేశంలోనే తొలి వర్టికల్ లిఫ్ట్ రైల్వే సీ బ్రిడ్జి. దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యాధునిక టెక్నాలజీని ఈ బ్రిడ్జి నిర్మాణంలో వినియోగించారు.

**వివరాలు...**

2019లో న్యూ పంబన్ రైల్వే బ్రిడ్జికి శంకుస్థాపన చేశారు.
నాలుగున్నరేళ్లలో నిర్మాణం పూర్తయింది.
పాత పంబన్ బ్రిడ్జి కాలం చెల్లిపోవడంతో కొత్తది నిర్మించారు.
బ్రిడ్జి సముద్రంలో ఉండడం, కొరోజన్ అధిక స్థాయిలో ఉండడం, గాలి వేగం ఎక్కువగా ఉండడంవంటి సమస్యలు తట్టుకునేలా న్యూ పంబన్ బ్రిడ్జి నిర్మాణంలో హై స్ట్రెంగ్త్ మెటీరియల్, పెయింట్స్ వినియోగించారు.
పాత పంబన్ బ్రిడ్జిపై కేవలం డీజిల్ ఇంజిన్లతో కూడిన రైళ్లు మాత్రమే వెళ్లే వీలుండేది. దాంతో కాలుష్యంతో పాటు, అధిక వ్యయం అయ్యేది.
కొత్త పంబన్ బ్రిడ్జిని ఎలక్ట్రిక్ ఇంజిన్లతో కూడిన రైళ్లు వెళ్లేలా తీర్చిదిద్దారు.
ఈ బ్రిడ్జిని లండన్ లోని టవర్ బ్రిడ్జి నమూనాను అనుసరించి నిర్మించారు. కొన్ని స్పానిష్ డిజైన్లను కూడా పరిశీలించారు.
ఈ బ్రిడ్జి ప్రధాన ప్రత్యేకత ఏంటంటే... ఇది సముద్రంపై నిర్మించిన వంతెన. కాబట్టి... సముద్రంలో షిప్ లు



వచ్చినప్పుడు ఇది పైకి వెళుతుంది. దాని కింద నుంచి షిప్ లు వెళ్లిపోతాయి.
గతంలో ఉన్న పాత బ్రిడ్జి స్ప్లిట్ విధానంలో ఉండేది. ఏవైనా నౌకలు వచ్చినప్పుడు బ్రిడ్జిని మాన్యువల్ గా ఆపరేట్ చేసేవారు. బ్రిడ్జి రెండుగా విడిపోగానే, ఆ గ్యాప్ లోంచి నౌకలు వెళ్లిపోయేవి. దాంతో 45 నిమిషాల సమయం పట్టేది. ఇప్పుడు కొత్త బ్రిడ్జి నిర్మాణంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించారు. ఏదైనా నౌక వచ్చినప్పుడు ఈ బ్రిడ్జి కేవలం ఐదున్నర నిమిషాల్లో పైకి లేస్తుంది. దాని కింద నుంచి ఎలాంటి అంతరాయాలు లేకుండా నౌకలు ప్రయాణిస్తాయి.
పాత బ్రిడ్జిపై రైళ్లు 50 కిలోమీటర్ల కంటే ఎక్కువ వేగం ప్రయాణించేందుకు వీలయ్యేది కాదు. కానీ కొత్త బ్రిడ్జిని అధికవేగంతో రైళ్లు ప్రయాణించేందుకు అనువుగా నిర్మించారు.
పాత పంబన్ బ్రిడ్జి ఉన్నప్పుడు 18 రైళ్లు నడిచేవి. కొత్త బ్రిడ్జి నిర్మించిన నేపథ్యంలో డిమాండ్ కు అనుగుణంగా ఎక్కువ రైళ్లు నడిచే అవకాశం ఉంది.

# ఢిల్లీ సీఎం అభ్యర్థి ఫిక్స్..
## అధిష్ఠానం చూపు అతడి వైపే

**న్యూఢిల్లీ :** న్యూఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఏకపక్షంగా ఓటరు పట్టం కట్టాడు. దీంతో దేశ రాజధానిలో దాదాపు 27 ఏళ్ల తర్వాత బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. అయితే ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని భారీగా నిర్వహించేందుకు ఆ పార్టీ అగ్రనేతలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్నారు. అంతేకాకుండా.. ఈ కార్యక్రమానికి దేశంలోని ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులను సైతం ఆహ్వానించాలని భావిస్తున్నారు. ఇదే అంశంపై ఇప్పటికే శనివారం సాయంత్రం ప్రధాని మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతోపాటు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమావేశమైన సంగతి తెలిసిందే. ఇక న్యూఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచిదేవా.. అసెంబ్లీకి ఎన్నికైన 48 మంది ఎమ్మెల్యేలతో ఆదివారం సాయంత్రం సమావేశం కానున్నారు. ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపికపై వారితో ఆయన చర్చించనున్నారు. మరోవైపు ఢిల్లీ ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపికపై ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో.. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఈ రోజు సాయంత్రం సమావేశం కానున్నారు. ఇంకోవైపు



ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రధాని మోదీ యూఎస్ పర్యటన అనంతరం నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఢిల్లీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా మాజీ సీఎం సాహెబ్ సింగ్ వర్మ కుమారుడు పర్వేష్ వర్మను ఎంపిక చేసే అవకాశముందని ఓ చర్చ అయితే జరుగుతోంది. న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానం నుంచి పర్వేష్ వర్మ.. ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌పై గెలుపొందారు. అదీకాక.. 2014,2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పశ్చిమ ఢిల్లీ నుంచి పర్వేష్ వర్మ ఎంపీగా గెలుపొందారు. కానీ గతేడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆయనకు బీజేపీ అగ్రనాయకత్వం టికెట్ కేటాయించలేదన్న సంగతి అందరికి తెలిసిందే. పార్టీ విజయం సాధించిన అనంతరం పర్వేష్ వర్మ విలేకర్లతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఎవరనేది పార్టీ అగ్ర నాయకత్వం నిర్ణయిస్తుందని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాల బలమైన నాయకత్వంలో.. ఢిల్లీలో నిజమైన మార్పు తీసుకురావడానికి తాము అవిశ్రాంతంగా కృషి చేస్తామని ప్రకటించారు. నిజాయితీ, పాదర్శకత, అభివృద్ధి కోసం ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల ఫలితాలపై ప్రధాని మోదీ సైతం స్పందించారు. ఢిల్లీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. దేశానికి ముఖ ద్వారమైన ఢిల్లీలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఈ సందర్భంగా ప్రజలకు ప్రధాని మోదీ హామీ ఇచ్చారు.

### ఏరో ఇండియా'లో 'ఏఎంసీఏ' విమానం..





**బెంగళూరు :** ప్రతిష్టాత్మకమైన ఏరో ఇండియా 2025 ఎగ్జిబిషన్ బెంగళూరులో సోమవారం(ఫిబ్రవరి10) నుంచి 14 దాకా జరగనుంది. రక్షణశాఖ,హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్,డీఆర్డీవో సంయుక్తంగా ఈ ఎగ్జిబిషన్‌ను నిర్వహిస్తున్నాయి. 60 దేశాలు తమ వైమానిక శక్తి సామర్థ్యాలను ప్రదర్శించనున్నాయి. ఏరో ఇండియాలో హైదరాబాద్‌కు చెందిన రక్షణ రంగ కంపనీ వెమ్ టెక్నాలజీస్ పాల్గొంటోంది. వెమ్ టెక్నాలజీస్ సాంకేతిక భాగస్వామ్యంలో రూపొందిన అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్(ఏఎంసీఏ) విమానాన్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఫిబ్రవరి 10న ఆవిష్కరించనున్నారు. ఏఎంసీఏ విమానంలో కీలక భాగాలను తయారు చేయడమే కాకుండా పూర్తి విమానాన్ని అసెంబుల్ చేసింది కూడా వెమ్ టెక్నాలజీసే కావడం గమనార్హం. అంతకుముందు ఏరో ఇండియా షోను కూడా మంత్రి ప్రారంభించనున్నారు. యుద్ధ విమానాల ఫ్యుసిలేజ్‌లు, జనరేటర్ల తయారీలో వెమ్ టెక్నాలజీస్ పేరు గాంచింది.రక్షణ రంగ విమానాలు, హెలికాప్టర్లకు అవసరమైన ఆన్ బోర్డ్ సిస్టమ్‌లను కూడా వెమ్ తయారు చేస్తోంది.

### 2026 మార్చి 31 నాటికి నక్సలిజం నుంచి విముక్తి




**న్యూఢిల్లీ:** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురెదురు కాల్పుల్లో 31 మంది మావోయిస్టులు ఆదివారంనాడు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్ చరిత్రలోనే రెండో భారీ ఎన్‌కౌంటర్‌గా దీనిని చెబుతున్నారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతం నుంచి భారీ ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఎన్‌కౌంటర్‌ను భద్రతా బలగాల భారీ సక్సెగా కేంద్ర హోం మంత్రి అమిత్‌షా సామాజిక మాధ్యమంలో అభినందించారు. 'నక్సలైట్ల నుంచి దేశానికి విముక్తి కలిగించే దిశగా బిజాపూర్‌లో భద్రతా బలగాలు భారీ సక్సెస్ సాధించారు. ఈ ఆపరేషన్‌లో 31 మంది నక్సల్స్‌ను బలగాలు మట్టుబెట్టాయి. భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు" అని అమిత్‌షా పేర్కొన్నారు. నక్సలిజం అంతానికి చేపట్టిన ఈ ఆపరేషన్‌లో ఇద్దరు సాహస జవాన్లు ప్రాణాలు కోల్పోయారనీ, దేశం కోశం ప్రాణాలర్పించిన ఈ త్యాగధనులను దేశం మరువదని చెప్పారు. జవాన్ల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, నక్సలిజం కారణంగా ఒక్క పౌరుడు కూడా ప్రాణాలు కోల్పోరాదని అన్నారు. బస్తర్ పోలీసు అధికారుల సమాచారం ప్రకారం, ఆదివారం ఉదయం బిజాపూర్ అడవుల్లో ఎన్‌కౌంటర్ మొదలైంది. 31 మంది నక్సల్స్‌ను మట్టుబెట్టినట్టు బస్తర్ ఐజీ పి.సుందరరాజ్ తెలిపారు. ఒక జిల్లా రిజర్వ్ గార్డు, టాస్క్ ఫోర్స్‌కు చెందిన మరో జవాను మృతి చెందారని, మరో ఇద్దరు గాయపడ్డారని చెప్పారు. మృతిచెందిన నక్సల్స్‌ను గుర్తించే ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. కాగా, 31 మంది నక్సల్‌ను జవాన్లు మట్టుబెట్టినట్టు ఛత్తీస్‌గఢ్ సీఎం అరుణ్ సావో ధ్రువీకరించారు. సాహజ జవాన్లకు అభినందనలు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో ప్రాణాలు కోల్పోయిన ఇద్దరు జవాన్లకు నివాళులర్పిస్తున్నామని అన్నారు.2026 నాటికి నక్సల్ విముక్తి భారతానికి మోదీ, అమిత్‌షా చేస్తున్న కృషిలో ఇదొక ముందడుగని చెప్పారు.

# కమలం పగ్గాలు బిసికే?
### వెనకబడిన వర్గాల వైపేఅధిష్ఠానం మొగ్గు




హైదరాబాద్: ఢిల్లీ ఎన్నికల్లో బంపర్ మెజార్టీతో విజ యం సాధించి జోష్‌లో ఉన్న భారతీయ జనతా పార్టీ (బిజెపి) దక్షిణాది రాష్ట్రాలపై పట్టు సాధించేందుకు ప్రత్యేక ఆపరేషన్ చేపట్టేందుకు వ్యూ హరచన చేస్తోంది. ఇందుకు తెలంగాణ నుంచే ఆ ప్రక్రియను ప్రారంభించాలని యోచిస్తోంది. బీజేపీ అ గ్ర నాయకత్వం ఈసారి తెలంగాణపైన ప్రత్యేకంగా దృష్టిపెట్టింది. ప్రస్తు తం తెలంగాణలో ఉన్న రాజకీయ పరిస్థితులను తమకు అనుకూలంగా మార్చుకోవాలని భావిస్తోంది. దీని లో భాగంగా బిజెపి రాష్ట్ర కొత్త అధ్యక్షుడి నియామకంపై పార్టీ హైకమాం డ్ ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చిన ట్లు తెలుస్తోంది. త్వరలోనే తెలంగా ణ బీజేపీకి నూతన అధ్యక్షుడి నియామకం ప్రకటన రానుందని తెలిసింది.సామాజిక సమీకరణాలతో రాష్ట్ర అధ్యక్ష ఎంపికపై పార్టీ అగ్రనాయకత్వం ఆచితూచి వ్యవహరిస్తోంది. తెలంగాణలో ఇప్పుడు బిసిల నినా దం మారు మోగడం, బిసిలకు కాంగ్రెస్ అన్యాయం చేసిందనే విమర్శలను బిజెపి గుప్పిస్తోంది. గత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో సామాజిక సమీకరణాలతో బీజేపీ బీసీ సీఎం నినాదం తీసుకొచ్చింది. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 8 స్థానాలు దక్కించుకోవడమే కాకు ండా పార్లమెంట్ ఎన్నికల్లోనూ ఎనిమిది ఎంపి స్థానాలను తన ఖాతాలో వేసుకోవడంతో బి జెపి తెలంగాణపైన పట్టు సాధించినట్లు పార్టీ నాయకత్వం భావించింది. గత అధ్యక్ష పదవి నుంచి బండి సంజయ్‌ను తప్పించి ఆ స్థా నంలో కిషన్ రెడ్డికి బాధ్యతలు అప్పగించిన తర్వాత పార్టీలో చోటు చేసుకున్న పరిణామాలతో ఇప్పుడు పార్టీ నాయకత్వం ఆచితూచి వ్యవహరిస్తోంది. కీలక పదవులు అగ్రనేతలకే ఇస్తున్నారనే విమర్శలకు చెక్ పెట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# ఆ క్రెడిట్ ఆయనకు దక్కాల్సిందే.. కానీ..



కాలికి చిన్న గాయమై రష్మిక కాస్త రెస్ట్‌లో ఉన్నారు. దాంతో శనివారం జరిగిన 'పుష్ప 2 ది రూల్' థ్యాంక్స్ మీట్‌కు హాజరుకాలేకపోయింది. దీంతో చిత్రబృందాన్ని ఉద్దేశించి నేషనల్ క్రష్ రష్మిక ధన్యవాదాలు చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేసింది. "శనివారం జరిగిన పుష్ప 2 థాంక్యూ మీట్‌లో నేను పాల్గొనలేకపోయా. కాకపోతే నేడు కొన్ని విషయాలు చెప్పాలనుకుంటున్నా. సుకుమార్ సర్, అల్లు అర్జున్, మైత్రి మూవీ మేకర్స్ సంస్థకు థాంక్యూ. మీరెంతో శ్రమించి మాకు ఇలాంటి మాస్టర్‌పీస్‌ను అందించినందుకు ఒక ప్రేక్షకురాలిగా ధన్యవాదాలు. అలాగే, శ్రీవల్లి గా చెప్పాలంటే మీకు ఎప్పటికీ నా హృదయంలో ప్రత్యేక స్థానం ఉంటుంది. ఈ సినిమాని తెరకెక్కించడంలో అన్ని విబాగాలు అద్భుతంగా వర్క్ చేశాయి. ఈ ప్రయాణంలో నన్ను భాగం చేసినందుకు, నాకు ఎప్పటికీ గుర్తుండిపోయే ప్రత్యేకమైన రోల్ ఇచ్చినందుకు థాంక్యూ" అని ఆమె పేర్కొన్నారు. అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో తెరకెక్కిన 'పుష్ప: ది రైజ్'కు కొనసాగింపుగా 'పుష్ప: 2 ది రూల్' వచ్చింది. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది. రష్మిక కథానాయిక. ఈ సినిమా గత డిసెంబరులో విడుదలై భారీ హిట్ అయింది. ఈ నేపథ్యంలోనే చిత్ర బృందం శనివారం రాత్రి హైదరాబాద్‌లో థ్యాంక్స్ మీట్‌ను ఏర్పాటు చేసింది. "ఈ సినిమా పోస్టర్‌పై నా బొమ్మ చూసుకున్న ప్రతిసారీ ఎంత అదృష్టమో అనిపిస్తుంది. మైత్రీ మూవీ మేకర్స్ వల్లే ఈ చిత్రం సాధ్యమైంది. దర్శకుడు సుకుమార్ ఓ విజయంలోని క్రెడిట్‌ను తాను తీసుకోకుండా అందరికీ పంచేస్తుంటాడు. కానీ, నిజంగా ఈ విజయంలోని పూర్తి క్రెడిట్ తనకే సొంతం" అని అన్నారామె.



## ఓటీటీలో కిచ్చా సుదీప్ లేటెస్ట్ యాక్షన్ థ్రిల్లర్

రక్త చరిత్ర-1,2 సినిమాలతో మొదటిసారి తెలుగు ఆడియెన్స్ ను పలకరించాడు కిచ్చా సుదీప్. ఆ తర్వాత రాజమౌళి ఈగ సినిమాతో టాలీవుడ్ లోనూ ఫేమస్ అయిపోయాడు. ప్రభాస్ బాహుబలి, చిరంజీవి సైరా నరసింహారెడ్డి సినిమాల్లోనూ కీలక పాత్రలు పోషించి తెలుగు ఆడియెన్స్ కు చేరువైపోయాడీ స్టార్ హీరో. అందుకే తన కన్నడ సినిమాలను కూడా డబ్బింగ్ చేసి తెలుగులో రిలీజ్ చేస్తున్నాడు సుదీప్. అలా రిలీజ్ చేసిన విక్రాంత్ రోణ తెలుగులోనూ సూపర్ హిట్ గా నిలిచింది. ఇదే క్రమంలో కిచ్చా సుదీప్ నటించిన లేటెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ మ్యాక్స్. విజయ్ కార్తికేయ తెరకెక్కించిన ఈ సినిమాలో వరలక్ష్మీ శరత్‌కుమార్, సునీల్, శరత్ లోహితస్య, ఉగ్రం మంజు తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. గత ఏడాది డిసెంబరు 27న కన్నడతో పాటు తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన మ్యాక్స్ మూవీ సూపర్ హిట్ గా నిలిచింది. సుదీప్ చేసిన యాక్షన్ సీక్వెన్స్, థ్రిల్లింగ్ అంశాలు పుష్కలంగా ఉండడంతో మ్యాక్స్ ఆడియెన్స్ ను బాగా మెప్పించింది. తక్కువ బడ్జెట్ తో తెరకెక్కిన మూవీ బాక్సాఫీస్ వద్ద రూ.60 కోట్లు వసూలు చేసింది. థియేటర్లలో ఆడియెన్స్ ను మెప్పించిన ఈ యాక్షన్ థ్రిల్లర్ మూవీ ఇప్పుడు ఓటీటీలోకి వస్తోంది. మ్యాక్స్ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ జీ5 సొంతం చేసుకుంది. తాజాగా సుదీప్ సినిమా ఓటీటీ రిలీజ్ పై అధికారిక ప్రకటన వచ్చేసింది. ఫిబ్రవరి 22వ తేదీ నుంచి మ్యాక్స సినిమా స్ట్రీమింగ్ రానుంది. దీనిపై ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు జీ5 బదులిస్తూ స్ట్రీమింగ్ తేదీని ప్రకటించింది. కన్నడతో పాటు తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో మ్యాక్స్ మూవీ స్ట్రీమింగ్ కానుందని తెలుస్తోంది.



## ఎన్టీఆర్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన బాలీవుడ్ బ్యూటీ

బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధా కపూర్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. స్త్రీ 2 సినిమాతో ఇండియన్ బాక్సాఫీస్ వద్ద సుమారు రూ. 500 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టి రికార్డ్ క్రియేట్ చేసిన ఈ బ్యూటీ ఇప్పుడు ఐటమ్ సాంగ్‌కు గ్రీన్ ఇచ్చేసిందట. చిత్రపరిశ్రమలో భారీ క్రేజ్ ఉన్న ఆమెకు ఐటమ్ సాంగ్స్‌లో నటించమని ఇప్పటికే భారీ ఆఫర్స్ వచ్చాయి. కానీ, ఆమె సున్నితంగానే వాటికి నో చెప్పింది. అయితే.. ఎన్టీఆర్, హృతిక్ రోషన్ బాలీవుడ్ మూవీ వార్2లో ఆమె స్టెప్పులు వేయనుందని తెలుస్తోంది. 'సాహో'తో తెలుగు వారికి పరిచయమైన శ్రద్ధా కపూర్‌కు టాలీవుడ్‌లో కూడా భారీగానే అభిమానులు ఉన్నారు. ఈ క్రమంలో ఆమె మంచి డ్యాన్సర్ కూడా.. అయితే, 'పుష్ప2'లో ప్రత్యేక పాట కోసం చిత్ర యూనిట్ ఆమెను సంప్రదించినట్లు టాలీవుడ్‌లో ప్రచారం జరిగింది. రెమ్యునరేషన్ విషయంలో డీల్ సెట్ కాకపోవడంతో ఆమె నో చెప్పారని కూడ వార్తలు వచ్చాయి. ఫైనల్‌గా ఆ ఛాన్స్ శ్రీలీల దక్కించుకుంది. ఇప్పుడు వార్2 సినిమాలో శ్రద్ధా కపూర్ ఒక ఐటమ్ సాంగ్‌లో కనిపించనుందని గట్టిగానే వినిపిస్తుంది. ఇందులో కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తుంది. స్పై యాక్షన్ థ్రిల్లర్‌ను అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ కూడా చాలా స్పీడ్‌గా జరుగుతోంది.

అల్లు అర్జున్ పుష్ప2 చిత్రానికి నో చెప్పిన శ్రద్ధా కపూర్.. ఎన్టీఆర్, హృతిక్‌తో కలిసి స్టెప్పులు వేయబోతున్నట్లు తెలుస్తోంది. ఇదే నిజమైతే సినీప్రియుల్ని ఉర్రూతలూగించేలా ఆ సాంగ్ ఉంటుందని ఫ్యాన్స్ సంబరపడుతున్నారు. త్వరలో ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించే ఛాన్స్ ఉందని శ్రద్ధ సన్నిహిత వర్గాలు తెలిపాయి.




## రెండు రోజులకు 'తండేల్' కలెక్షన్స్..

# బాక్సాఫీస్ వద్ద తగ్గేదే లే

బాక్సాఫీస్ వద్ద తండేల్ రెండో రోజు కూడా భారీ కలెక్షన్స్ సాధించింది. నాగచైతన్య కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా ఈ చిత్రం ఉండనుందని బాక్సాఫీస్ లెక్కలు చెబుతున్నాయి. చందు మొండేటి డైరెక్షన్‌కు దేవీశ్రీ ప్రసాద్ మ్యూజిక్ తోడైతే ఎలా ఉంటుందో తండేల్ విజయం చూపుతుంది. నాగచైతన్య, సాయి పల్లవి జోడిపై ప్రేక్షకుల నుంచి ప్రశంసలు వస్తున్నాయి. ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం మొదటి రోజు రూ. 21.27 కోట్లు రాబట్టి నాగచైతన్య కెరీర్‌లో బిగ్గెస్ట్ ఓపెనింగ్ చిత్రంగా రికార్డ్ క్రియేట్ చేసింది. శనివారం వీకెండ్ కావడంతో బాక్సాఫీస్ వద్ద తండేల్ దెబ్బ బలంగానే పడింది. రెండురోజులకు గాను రూ. 41.20 కోట్లు రాబట్టింది. ఇంకా ఆదివారం సెలవు రోజు ఉంది కాబట్టి సులువుగా రూ. 50 కోట్ల మార్క్‌ను దాటుతుందని ఇండస్ట్రీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. భారీ బడ్జెట్‌తో బన్నీ వాసు, అల్లు అరవింద్ ఈ మూవీని నిర్మించారు. సినిమా విడుదలకు ముందే తండేల్ పాటలు, డైలాగులతో భారీ అంచనాలను క్రియేట్ చేసింది. సినిమా బాగుందని పాజిటివ్ టాక్ రావడంతో టికెట్ల బుకింగ్‌లో వేగం పెరిగింది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613